ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మల్లాపూర్, డిసెంబర్ 8: గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీపీఎం మల్లేశం అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గొర్రెపల్లి, వేంపల్లి, వెంకట్రావుపేట గ్రామాల్లోని ఐకేపీ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. అలాగే కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను సిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏపీఎం లక్ష్మీరాజం, సీసీలు రమేశ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాపూర్: వెంకట్రావుపేటలోని కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీపీఎం మల్లేశ్

బీర్‌పూర్‌లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 8: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కొద్ది రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో పాటు చిరుజల్లులు పడడంతో కొనుగోళ్లను నిలిపివేశారు. శుక్రవారం మళ్లీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. ఇప్పటి వరకు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మోతినగర్‌లో 1,200 క్వింటాళ్లు, తుంగూర్‌లో 8వేల క్వింటాళ్లు, రంగసాగర్‌లో 400 క్వింటాళ్లు, కండ్లపల్లిలో వెయ్యి క్వింటాళ్లు, మొత్తం 13,800 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సహకార సంఘం సీఈవో తిరుపతి తెలిపారు.

లక్ష దీపాలను వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా లక్ష దీపోత్సవం

జగిత్యాల టౌన్, డిసెంబరు 8: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం గ్రౌండ్‌లో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తర కాశీ పీఠాధిపతి స్థిత ప్రజ్ఞానంద స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి కార్తీక మాస విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ముదుగంటి రవీందర్‌రెడ్డి, అరవ లక్ష్మి, ఏసీఎస్ రాజు, అరుణ్‌కుమార్, గజోజు సంతోష్, అంకర్ సుధాకర్, కిషోర్‌సింగ్, బిట్టు, లక్ష్మారెడ్డి, శంకర్, మామిడాల రాములు, కూర్మాచలం సతీశ్, మాడిశెట్టి మల్లేశం, కట్ట విజయ్, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఫ్రెషర్స్' డే

మెట్‌పల్లి, డిసెంబర్ 8: మెట్‌పల్లి పట్టణంలోని వాసవీ గార్డెన్స్‌లో శుక్రవారం వాగ్దేవి డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు, ఆటా పాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ కోలు రవి, డైరెక్టర్లు కమలాకర్‌రావు, ఇల్లెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు చెక్కును అందజేస్తున్న ఎంపీపీ జాజాల భీమేశ్వరి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 8: ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి, కేశవపూర్, గోదూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆదేశాల మేరకు ఎంపీపీ జాజాల భీమేశ్వరి అందజేశారు. వేములకుర్తి గ్రామానికి చెందిన అబ్బ నర్సుకు ₹లక్ష, దోనికెల శోభకు ₹60వేలు, యామాపూర్ గ్రామానికి చెందిన బోరుగం లక్ష్మికి ₹47వేలు, కేశాపూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్‌కు ₹51వేలు, గోధూర్ గ్రామానికి చెందిన నీలి లింగానికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జాజాల జగన్‌రావు, డాక్టర్ పెంట లింబాద్రి, సున్నం సత్యం, బోర్గం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధర్మపురి, డిసెంబర్ 8: బుగ్గారం, నేరెళ్ల విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని తుమ్మెనాల, నేరెళ్ల, గోవిందుపల్లి, వెల్గొండ, చిన్నాపూర్, చందయ్యపల్లి, బుగ్గారం గ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని ఏఈ బండారి అశోక్ తెలిపారు. 33కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

మల్యాల, డిసెంబర్ 8: మల్యాల మండలంలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా శనివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్టు ట్రాన్స్‌కో ఏఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల, తక్కళ్లపల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని మల్యాల, నూకపల్లి, రాజారం, తక్కళ్లపల్లి, మానాల, మ్యాడంపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మద్దుట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని మద్దుట్ల, గొర్రెగుండం, గొల్లపల్లి, రామన్నపేట, నూకపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, గృహ, వాణిజ్య వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

కోరుట్ల, డిసెంబర్ 8: పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని కోరుట్ల పట్టణ ఏఈ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. స్థానిక కల్లూరు రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతు పనుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగనుందని గృహ, వాణిజ్య వినియోగదారులు సహకరించాలన్నారు.

13న మండల సర్వ సభ్య సమావేశం

పెగడపల్లి, డిసెంబర్ 8: పెగడపల్లి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సభ్యులు, అన్ని శాఖల మండల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

'బేటీ బచావో-బేటీ పడావో'పై అవగాహన

'బేటీ బచావో-బేటీ పడావో' పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 8: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస గ్రామంలో జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడారు. ప్రతి బాలికను చదివించాలని, విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. నేటి మహిళలు పురుషులకు దీటుగా రాణించాలని సూచించారు. మహిళలకు సఖీ 181, 1098 చైల్డ్‌లైన్, తదితర ట్రోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఇంటో తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోతే 14567 నంబర్‌కి ఫోన్ చేయాలని చూసించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మమత, రాణి, మహిళా సాధికారత కేంద్రం గౌతమీ జెండర్ స్పెషలిస్ట్ లావణ్య, లీగల్ కౌన్సిలర్ రజిత, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్, మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శంకరయ్య

గొల్లపల్లి, డిసెంబర్ 8; గొల్లపల్లి మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. శుక్రవారం ఎంపీపీ నక్క శంకరయ్య అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో మం డల సర్వ సభ్య సమావేశం జరిగింది. మూడు నెలలకోసారి నిర్వహించే సమావేశానికి అన్ని శా ఖల అధికారులు విధిగా హజరు కావాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అధికారుల హా జరు తక్కువగా ఉంది. అలాగే ప్రజాప్రతినిధులు సైతం హాజరు కాలేదు. కోరానికి సరిపడా ఎంపీటీసీలను రప్పించుకుని సమావేశం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయం, విద్యుత్, వై ద్యం, సాగునీరు, తాగునీరు, విద్యా, శిశు సంక్షే మం, తదితర శాఖల అధికారులు మొక్కుబడిగా ఎజెండాలోని అంశాలను చదివి వినిపించారు. ఆయా అంశాలపై ప్రశ్నించే వారు లేకుండా పో యారు. సమావేశంలో ఎంపీడీవో నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి 'మాస్ట్రో' విరాళం

కథలాపూర్, డిసెంబర్ 8: కథలాపూర్ మండల కేంద్రంలోని మాస్ట్రో హైస్కూల్ విద్యార్థులు ₹66 వేల విరాళాన్ని గోదావరిఖనిలోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ ఆశ్రమ నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గల విద్యార్థులు ఈ డబ్బును సేకరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమ నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న మాస్ట్రో ఉపాధ్యాయ బృందం

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసిన నాయకులు

ఆదిశ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి, డిసెంబర్ 8: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆదిశ్రీనివాస్‌ను శుక్రవారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు రామారెడ్డి, లక్ష్మీనర్సయ్య, దని శెట్టి రాజన్న, కుంట బక్కన్న, గొర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కథలాపూర్, డిసెంబర్ 8: కథలాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చింతకుంట, భూషన్‌రావుపేట, సిరికొండ, కలికోట, పోతారం గ్రామాల కాంగ్రెస్ నాయకులు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొట్ల అంజయ్య, గడ్డం స్వామిరెడ్డి, వాకిటి రాజరెడ్డి, కూన శ్రీనివాస్, గడ్డం చిన్నరెడ్డి, కాశవత్రి వంశీ, సాయితేజ, కూన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

కోరుట్ల, డిసెంబర్ 8: పట్టణానికి చెందిన మాడవేణి సునీల్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శుక్రవారం నియమితులయ్యారు. ఈమేరకు ఢిల్లీలో నిర్వహించిన ఆ పార్టీ జాతీయ మహాసభల్లో రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడారు. విద్యార్థులందరిని దేశభక్తి, జాతీయత భావం వైపు నడిపిస్తానని, విద్యారంగ సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖ ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి మృతి

లచ్చయ్య (ఫైల్)

వెల్గటూర్, డిసెంబర్ 8: ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇప్పల లచ్చయ్య (70) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కేసీఆర్ టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు పార్టీలోనే కొనసాగుతూ వివిధ హోదాల్లో పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఎంపీటీసీగా, ముదిరాజ్ సంఘం నాయకుడిగా కూడా పని చేశారు. లచ్చయ్య మృతి పట్ల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.